గోలేటి సీహెచ్‌పీలో మాట్లాడుతున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు అంబాల ఓదెలు

ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

రెబ్బెన, జనవరి 16 : ఐక్య ఉద్యమాల ద్వారానే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కారమవుతాయని తెలంగాణ బొగ్గు గనుల కాంట్రాక్టు కార్మికుల సంఘం (టీబీజీకేఎస్ అనుబంధం) బెల్లంపల్లి ఏరియా అధ్యక్షుడు అంబాల ఓదెలు అన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సీహెచ్‌పీలో గురువారం ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం జేఏసీతో చేసిన ఒప్పందం ఈ రోజు వరకు అమలు చేయడం లేదని, బెల్ట్ క్లీనింగ్ కన్వీనెన్స్ డ్రైవర్లు, బ్లాస్టింగ్ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు రావడం లేదన్నారు. నర్సరీ కార్మికులకు కనీసం అగ్రికల్చర్ జీవో కూడా అమలు చేయడం లేదని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెలా 7న వేతనాలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు ఎరుగంటి గోపాల్, మేకార్తి రాజేశం, అవిల్ల రాజన్న, ఇట్ల వెంకటేశ్, రాజు, మల్లేశ్ ఉన్నారు.

ఇరువర్గాల దాడిలో 16 మందిపై కేసు

ఇంద్రవెల్లి, జనవరి 16: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం హర్కాపూర్‌తండా గ్రామానికి చెందిన ఇరువర్గాల మధ్యలో జరిగిన దాడిలో 16 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. హర్కాపూర్‌తండా గ్రామానికి చెందిన ఆడె అవినాశ్‌తో అదే గ్రామానికి చెందిన ప్రమీలకు 2021లో వివాహం జరిగింది. వారిద్దరు ఒకే గ్రామానికి చెందిన వారు ఉండడంతో అప్పటి నుంచి భార్యభర్తలు కలిసిమెలిసి ఉన్నారు. గత కొంతకాలంగా భార్యభర్తల మధ్య గొడవల కారణంగా భార్య ప్రమీల పుట్టింటికి వెళ్లి ఉంటుంది. అయితే రెండు నెలల క్రితం గ్రామ పెద్దలు పంచాయితీ నిర్వహించగా రాథోడ్ ప్రమీల రాలేదు. అయితే భర్త అవినాశ్ పలుమార్లు భార్య ప్రమీలను తీసుకురావడానికి వెళ్లగా వారిద్దరి మధ్యలో గొడవ జరిగింది. బుధవారం ఇరువర్గాలకు చెందిన కుటుంబీకులు, సమీప బంధువుల మధ్య మాటమాట పెరిగి కర్రలు, బండ్లరాళ్లతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ప్రమీల ఫిర్యాదు మేరకు తన భర్త అవినాశ్‌తో పాటు అంకుష్, సునీల్, నితేశ్, రాంలాల్, రుక్మాబాయిలపై కేసు నమోదైంది. కౌంటర్ పిటిషన్‌గా ఆడే అవినాష్ ఫిర్యాదు చేయగా తన భార్య ప్రమీలతో పాటు రాథోడ్ అయిలబాయి, జాదవ్ శ్రీశాంత్, రాథోడ్ రాందాస్, రాథోడ్ ప్రేమ్‌దాస్, జాదవ్ రమేశ్, జాదవ్ సంజీవ్, జాదవ్ విద్యాసాగర్, జాదవ్ ప్రతాప్, రాథోడ్ శేషారావ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు.

ప్రమాదకరంగా మూలమలుపు

ప్రమాదకరమైన ఖానాపూర్-తర్లపాడు మధ్యలో రహదారి మూలమలుపు

ఖానాపూర్, జనవరి 16 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు వెళ్లే రహదారిలో పలు చోట్ల ప్రమాదకరమైన మూలమలుపులతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రం నుంచి జగిత్యాల, కరీంనగర్ జిల్లాలతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలకు నిత్యం వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఖానాపూర్ నుంచి తర్లపాడు వరకు మూడు కిలో మీటర్ల రోడ్డు ఉన్నప్పటికీ జాతీయ రహదారి 222 అనుకొని ఉన్న తర్లపాడు మూల మలుపుల వద్ద వాహన చోదకులకు హెచ్చరిక సూచిక బోర్డులు లేవు. దీంతో అక్కడి మూల మలుపు వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. ఇక్కడ చెట్ల గుబుర్లు విపరీతంగా పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు కనిపించక రోడ్డుపై చాలా మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. ఈ లింకు రోడ్డు నుంచి జిల్లా సరిహద్దు రహదారికి వెళ్లే సదుపాయం ఉన్నందున నిత్యం వేల సంఖ్యలో వాహనాలు నడుస్తున్నాయి. ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు ఇప్పటికైన దృష్టి సారించి ప్రమాదకరమైన మలుపు దగ్గర రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించి మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జీ దేవేందర్

మాట్లాడుతున్న మందమర్రి జీఎం దేవేందర్

మందమర్రి, జనవరి 16: ఈ నెల 26న మందమర్రి ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఏరియా జీఎం జీ దేవేందర్ అధికారులకు సూచించారు. ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఏరియా జీఎం కార్యాలయంతో పాటు సింగరేణి పాఠశాల మైదానంలో వేడుకల నిర్వహణ ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం విజయ్ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, డీవైజీఎం(ఈ అండ్ ఎం) వెంకటరమణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, సివిల్ ఎస్ఈ రాము, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఓసీపీపై సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీరాంపూర్, జనవరి 16 : శ్రీరాంపూర్ ఓసీపీపై గురువారం మేనేజర్ బ్రహ్మాజీ సింగరేణి 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జీఎం చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, చంద్రమోహన్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిది కుమ్రుద్దీన్, సీనియర్ పీవో శంకర్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఓసీపీపై సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మేనేజర్ బ్రహ్మాజీ

జీఎంను కలిసిన స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు

శ్రీరాంపూర్, జనవరి 16 : సింగరేణి సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు హర్షరెడ్డి గురువారం శ్రీరాంపూర్ జీఎం ఎల్‌వీ సూర్యనారాయణను కలిశారు. ఈ సందర్భంగా జీఎం హర్షరెడ్డిని సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియా న్యాయ సంబంధిత అంశాలను హైకోర్టులో వీలైనంత తొందరగా పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం ఎన్ సత్యనారాయణ, ఏజీఎం మురళీధర్, పీవోలు ఏవీ రెడ్డి, డీవీజీఎం అరవిందరావు పాల్గొన్నారు.

సింగరేణి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు హర్షరెడ్డిని సన్మానిస్తున్న జీఎం సూర్యనారాయణ

న్యాయవాదికి సన్మానం

న్యాయవాదిని సన్మానిస్తున్న నేతాజీ యువజన సంఘం సభ్యులు

భైంసా, జనవరి 16: నిర్మల్ జిల్లా భైంసా కిసాన్‌గల్లికి చెందిన నిమ్మలోల్ల రాము న్యాయ విద్య పూర్తి చేసుకొని పట్టా పొందిన సందర్భంగా నేతాజీ యువజన సంఘం సభ్యులు గురువారం శాలువాతో సత్కరించారు. ఇక్కడ నేతాజీ యువజన సంఘం సభ్యులు రావుల పోశెట్టి, కాండ్లి సాయినాథ్, స్వామి, రవి, గట్టు, రవి ఉన్నారు.

భార్య చేతిలో భర్త హతం

రెబ్బెన, జనవరి 16: మండలం తక్కలపల్లికి చెందిన పుప్పాల సతీశ్(30) అతని భార్య పుప్పాల రజిత చేతిలో హతమైనట్లు రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..తక్కలపల్లికి చెందిన పుప్పాల సతీశ్‌కు రజితతో 7 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి 4 ఏళ్ల కుమారుడున్నాడు. ప్రస్తుతం రజిత 9 నెలల గర్భిణిగా ఉన్నది. సతీశ్ కూలీ పనులు చేసేవాడు. ప్రతి రోజూ మద్యం తాగి ఇంటికి వచ్చేవాడు. ఈ విషయంలో భార్య రజితతో తరచూ గొడవలు జరిగేవి. గురువారం సతీశ్ మద్యం తాగి సమీపంలోని అమ్మమ్మ ఇంటికి వెళ్లి పడుకున్నాడు. అక్కడికి రజిత వెళ్లి గుర్తు తెలియని పురుగుల మందు సతీశ్‌కు తాగిస్తుండగా బంధువులు గాజుల సందీప్, గాజుల నగేశ్ గమనించి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లి చూడగా మంచంపై సతీశ్ నురగలు కక్కుతూ మృతి చెందాడు. సతీశ్ తల్లి అమృత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న ఎస్ఐ

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నర్సాపూర్ (జీ), జనవరి, 16: నిర్మల్ జిల్లా నర్సాపూర్(జీ) మండలంలోని దర్యాపూర్ గ్రామంలో స్నేహితుల జ్ఞాపకార్థం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను గురువారం ప్రారంభించారు. అనంతరం మిత్రులు అనంతుల సతీశ్, జాదవ్ సంజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ టోర్నీలో ఆరు జట్లు పాల్గొనగా గెలుపొందిన రెండు జట్ల క్రీడాకారులకు మొదటి బహుమతి రూ. 3 వేలు, రెండవ బహుమతి రూ. 2 వేలు అందజేసి ట్రోఫీని అందజేశామని బహుమతి ప్రదాత గుండాజీ గణేశ్ తెలిపారు. యువకులు ఎస్ఐ సాయి కిరణ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సాయికిరణ్, పంచాయతీ కార్యదర్శి నవనీత్ కుమార్, మాజీ సర్పంచ్ గోవింద్ రెడ్డి, చిన్నోల్ల ప్రవీణ్, అర్జున్, రమేశ్, యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కారుపై నేతన్నల పోరుబాట

- 20న కలెక్టరేట్ల ముట్టడి
- 25న భారీ బహిరంగ సమావేశం
- సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగింపు
- నేత కార్మికుల సంఘం స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో చేనేత సమస్యలు పరిష్కారం కోసం నేత కార్మికులు కాంగ్రెస్ సర్కారుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామని నేత కార్మిక సంఘాల నాయకులు కూరపాటి రమేశ్, వీ శాంతికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 20న జిల్లా కలెక్టరేట్ల ముట్టడించి, ధర్నా తదితర కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దశలవారీగా జరగనున్న పోరాటంలో భాగంగా వచ్చే నెల 25న భారీ బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

చేనేత కార్మికుల డిమాండ్లు

- చేనేత వస్త్ర పరిశ్రమ కార్మికుల కోసం ఉపాధి, సంక్షేమ, అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి.
- అభివృద్ధి బోర్డులకు రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి.
- ప్రతి కార్మికుడికి రూ.5 లక్షల పెట్టుబడి సాయం అందించాలి.
- కాంగ్రెస్ సర్కారు నిలిపివేసిన త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని తిరిగి కొనసాగించాలి.
- ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలి.
- చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలి.
- చేనేత సహకార సంఘాలు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలి.
- నూలు రంగుల సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలి.
- ఇల్లులేని చేనేత కార్మికులకు హౌస్‌తో పాటు వర్క్‌షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలి.
- టెస్కో ద్వారా చేనేత సహకార సంఘాల్లో నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయాలి.
- అందుకోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి.

నిజామాబాద్ బల్దియా ఎదుట ధర్నా చేస్తున్న మెప్మా ఆర్పీలు

వేతనాలు చెల్లించాలని మెప్మా ఆర్పీల ధర్నా

కంఠేశ్వర్, జనవరి 16: వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట మెప్మా ఆర్పీలు ధర్నాకు దిగారు. ఆర్నెల్ల వేతనాలు విడుదల కాగా, ఐదు నెలలవి చెల్లించి, ఇంకో నెల వేతనం నిలిపి వేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఇప్పటిదాకా అన్ని సర్వేల్లో పాల్గొన్నామని, అనారోగ్య కారణాలతో కొంత మంది గైర్హాజరైతే వేతనాలు ఆపడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దీనిపై మెప్మా పీడీ రాజేందర్‌ను వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్నామని, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారిని సంజాయిషీ ఇవ్వాలని కోరామని చెప్పారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎజాజ్ ఖాన్

రేషన్‌కార్డు సర్వే అడ్డగింత

- జాబితాలో తమ పేర్లు లేవని గ్రామస్తుల నిరసన
- వెరిఫికేషన్ ప్రక్రియను బహిష్కరించిన తండావాసులు

కుంటాల, జనవరి 16 : నిర్మల్ జిల్లా కుంటాల మండలం దౌనెల్లిలో గురువారం రేషన్ కార్డు సర్వే చేస్తున్న ప్రభుత్వ సిబ్బందిని గ్రామస్తులు అడ్డుకున్నారు. దౌనెల్లి గ్రామ పంచాయతీలో దౌనెల్లి తండా, మహాదేవ తండా అనుబంధ గ్రామాలుగా ఉన్నాయి. ఈ తండాల్లో 1200కు పైగా జనాభా ఉండగా.. 100 మంది రేషన్‌కార్డుల కోసం అర్జీలు సమర్పించారు. దౌనెల్లికి 20, దౌనెల్లి తండాకు 22, గమ్మపూర్ తండాకు 5, మహదేవ్ తండాకు నాలుగు కార్డులు మంజూరయ్యాయి. గురువారం రెవెన్యూ అధికారులు షార్ట్ లిస్టు అయిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేయడానికి వెళ్లారు. 51 మంది లబ్ధిదారుల పేర్లు మాత్రమే వెరిఫికేషన్ లిస్ట్‌లో ఉండడంతో గ్రామస్తులు అధికారులను నిలదీసి, వెరిఫికేషన్ ప్రక్రియను అడ్డుకున్నారు. అర్హులందరికీ కార్డులివ్వకుండా కొందరికే ఎలా ఇస్తారని మండిపడ్డారు. తహసీల్దార్ ఎజాజ్‌ఖాన్ వచ్చి గ్రామస్తులతో మాట్లాడగా వారు అర్జీని సమర్పించారు.

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం

1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068.

ఫోన్ నం.లు 040-29803086/3186, ఇ-మెయిల్ : ol.hyderabad@mca.gov.in

ఫారం నెం.63

(రూల్ 148(1) మూడండి)

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో: అమరావతి వద్ద (ప్రారంభ అధికారపరిధి)

కంపెనీల చట్టం, 1956 విషయంలో

మరియు

పయనీర్ అల్లాయ్ కాస్టింగ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో

C.P. నం. 171/2011

తమ క్లెయింను నిరూపించుటకు క్రెడిటార్లకు (కార్మికులతో సహా)

నోటీస్ ప్రకటన

పైన తెలిపిన కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) యొక్క క్రెడిటార్లకు (కార్మికులతో సహా) తెలియజేయునదేమనగా కంపెనీల చట్టం, 1956 సెక్షన్ 530 క్రింద ప్రాధాన్యం ఇచ్చుటకు వారి సంబంధిత పేర్లు, చిరునామాలు మరియు డెట్ లేదా క్లెయిం మరియు ఏదేని టైటిల్ వివరాలతో నిర్ణీత ఫారంలో సదరు డెట్ లేదా క్లెయింను నిరూపించు అఫిడవిట్‌తో, **17 ఫిబ్రవరి 2025న లేదా ఆలోగా అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం, 1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068** వద్ద బట్వాడా లేదా సదరు తేదీలోగా అతనికి చేరువిధంగా అఫీషియల్ లిక్విడేటర్‌కు పోస్ట్ ద్వారా పంపించి పైన తెలిపిన కంపెనీపై వారి సంబంధిత డెట్స్ లేదా క్లెయింలను రుజువులను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం యొక్క అఫీషియల్ లిక్విడేటర్‌కు దాఖలు చేయవలసిందిగా వారికి తెలియజేయడమైనది. ఎవరేని క్రెడిటార్ పైన తెలిపిన విధంగా పరిమిత కాల వ్యవధిలోగా అతని/ఆమె/వారి అఫిడవిట్ రుజువును దాఖలు చేయుటలో విఫలమైతే అతని/ఆమె/వారి డెట్ రుజువు ముందు లేదా సందర్భాన్ని బట్టి సదరు పంపిణీ నుండి డివిడెండ్ పంపిణీ ప్రయోజనం నుండి మినహాయించబడును.

అఫీషియల్ లిక్విడేటర్ నుండి వ్రాతపూర్వకంగా నోటీస్ ద్వారా అతని/ఆమె/వారి రుజువును పంపిన ఎవరేని క్రెడిటార్ (కార్మికులతో సహా) స్వయంగా లేదా అతని/ఆమె/వారి అడ్వకేట్ ద్వారా సదరు నోటీస్‌లో తెలిపిన సదరు సమయం మరియు ప్రదేశం వద్ద సదరు డెట్ లేదా క్లెయిం విచారణకు హాజరు కావలెను మరియు అతని/ఆమె/వారి డెట్ లేదా క్లెయింకు అవసరమైన తదుపరి సాక్ష్యాలను దాఖలు చేయవలెను.

తేది: 13 జనవరి 2025

సం/-

(U.K.సాహూ, ICLS)

అఫీషియల్ లిక్విడేటర్,

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం,

హైదరాబాద్

గమనిక: నోటరీ చేయబడిన రూ.20/- నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై కంపెనీల (కోర్ట్) రూల్స్, 1959 లోని రూల్ 151, 152 మరియు ఇతర వర్తించు రూల్స్ క్రింద మద్దతునిచ్చే డాక్యుమెంట్లతో సహా సందర్భాన్ని బట్టి ఫారం నెం.66 లేదా ఫారం నెం.67లో క్లెయింను దాఖలు చేయవలెను.

మూడు యూనివర్సిటీల పీహెచ్‌డీ కోర్సులపై యూజీసీ నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 16: ప్రమాణాలకు అనుగుణంగా లేని పీహెచ్‌డీ డిగ్రీల కోర్సులను నిర్వహిస్తున్న రాజస్థాన్‌లోని మూడు విశ్వవిద్యాలయాలపై యూజీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయా యూనివర్సిటీల పీహెచ్‌డీ డిగ్రీల ప్రోగ్రాములపై అయిదేండ్లపాటు నిషేధం విధించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే తమ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని తెలిపింది. చురులోని ఓపీజేఎస్, అల్వార్‌లోని సన్‌రైజ్, ఝున్‌ఝునూలోని సింఘానియా యూనివర్సిటీలు ఆఫర్ చేసే పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌లో చేరొద్దని.. అవి చెల్లవని హెచ్చరించింది.

90 కోట్లు దాటనున్న ఇంటర్నెట్ యూజర్లు

న్యూఢిల్లీ: ఇంటర్నెట్ యూజర్ల సంఖ్య 2025లో 90 కోట్లు దాటే అవకాశం ఉందని 'ఇంటర్నెట్ ఇన్ ఇండియా రిపోర్ట్, 2024' అంచనా వేసింది. 2024లో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 88.6 కోట్లకు పెరిగింది. డిజిటల్ కంటెంట్ కోసం ఇండిక్ భాషల వినియోగం వృద్ధి చెందడంతో ఇంటర్నెట్ యూజర్లు 90 కోట్లు దాటిపోయే అవకాశం ఉందని అంచనావేసింది. ఇంటర్నెట్ యూజర్లలో 55 శాతం గ్రామీణ ప్రాంతాలవారే. వీరి సంఖ్య 48.8 కోట్లు.

కుంభమేళాపై స్టీవ్ జాబ్స్ లేఖకు రికార్డు ధర

న్యూఢిల్లీ: 'యాపిల్' సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ పందొమ్మిదేళ్ల వయసులో కుంభమేళాపై రాసిన లేఖ వేలంలో రూ.4.32 కోట్లు పలికింది. భారతలో ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే కుంభ మేళాకు తాను వెళ్లాలనుకుంటున్నానని దీనిలో రాశారు. 'శాంతి స్టీవ్ జాబ్స్' అని సంతకం చేశారు. స్టీవ్ అప్పట్లో ఉత్తరాఖండ్‌లోని నీమ్ కరోలీబాబా ఆశ్రమంలో ఏడు నెలలు గడిపారు. ఇంటికి వెళ్లిన తర్వాత, 'నేను గుండు చేయించుకున్నాను. భారతీయ కాటన్ వస్త్రాలను ధరించాను. చర్మం చాకొలెట్ బ్రౌన్-రెడ్ రంగులోకి మారింది' అని రాశారు. జాబ్స్ మరణించినప్పటికీ, ఆయన సతీమణి లారెన్ మహా కుంభ మేళాకు హాజరయ్యారు. ఆమె పేరును 'కమల'గా మార్చుకున్నారు. స్వామి కైలాసానంద గిరి వద్ద ఆధ్యాత్మిక సాధన చేస్తున్నారు.

RELOADED VERSION FROM TODAY IN THEATRES

మల్టిప్లెక్స్ టికెట్ ధర : ~~295~~/- 150/-, ~~350~~/- 200/-

సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned

MYTHRI రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.45

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
మీరజ్ సినిమాస్ - చందానగర్
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
PVR గలేరియా - పంజాగుట్ట
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
PVR పివిఆర్ - మూసారంబాగ్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
AMB ఎఎంఆర్ - మౌలాలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

పివిఆర్‌యస్2 - వరంగల్
వెంకటేశ్వర - మంచిర్యాల
MYTHRI శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
MYTHRI కెపియస్ (అదిత్య) - ఖమ్మం 11.00AM
కమల 70 ఎ/సి - బైంసా
సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
శాంతి 70 ఎ/సి - మరిపెడ
MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
రంగ ఎ/సి - కోదాడ
పివిఆర్ వేణు - నిజామాబాద్
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి

హిందీ వెర్షన్

Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
Cinépolis సుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX సత్వనెక్లిస్ మాల్ ఎ/సి - కవాడిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP